క్లుప్తంగా

సీఎం జగన్‌ను కలిసిన వైస్ ఎంపీపీ



నారాయణపురంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి, వేమూరి జితేంద్రకుమార్

దెందులూరు: మేమంతా సిద్ధం బస్సు యాత్రలో భాగంగా జిల్లాలో పర్యటిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మంగళవారం ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరితోపాటు దెందులూరు వైస్ ఎంపీపీ వేమూరి జితేంద్రకుమార్ కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొఠారు మాట్లాడుతూ జితేంద్రకుమార్ గడప గడపకు మన ప్రభుత్వంతో పాటు పార్టీపరమైన అన్ని రకాల కార్యక్రమాల్లో చురుగ్గా పార్టీకి సేవలందిస్తున్నారని సీఎంకు వివరించారు. ఈ సందర్భంగా సీఎం జగన్ వైస్ ఎంపీపీ జితేంద్రకుమార్‌ను అభినందించారు.

19న కొఠారు అబ్బయ్య చౌదరి నామినేషన్



దెందులూరు: దెందులూరు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఈ నెల 19న నామినేషన్ దాఖలు చేయనున్నట్టు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి స్పష్టంచేశారు. మంగళవారం దెందులూరు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ జగనన్న ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరి దీవెనలతో, సంక్షేమాభివృద్ధిని కొనసాగించేందుకు, ప్రజలకు బంగారు భవితను కల్పించాలనే సంకల్పంతో 19న నామినేషన్ దాఖలు చేస్తామన్నారు. ఉదయం 8 గంటలకు పెదవేగి మండలం రాటాలకుంటలోని రాట్నాలమ్మవారిని దర్శించుకుని అనంతరం భారీ బైక్ ర్యాలీ నిర్వహిస్తామన్నారు. సూర్యారావుపేట, పెదవేగి, గోపన్నపాలెం, సోమవరప్పాడు, ఆశ్రం జంక్షన్, పాలగూడెం, కొవ్వలి గ్రామాల మీదుగా దెందులూరు తహసీల్దార్ కార్యాలయానికి చేరుకుని నియోజకవర్గ ప్రజలతో కలిసి నామినేషన్ దాఖలు చేస్తామన్నారు. నియోజకవర్గ ప్రజలు, వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, నాయకు లు, కార్యకర్తలు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి కోరారు.


ఎన్నికల విధులపై శిక్షణ

ఉంగుటూరు: ఎన్నికల విధి విధానాలపై పీఓ, ఏపీఓలకు ఉంగుటూరులో మంగళవారం శిక్షణ ఇచ్చారు. ఆర్వో ఖాజా వలి మాట్లాడుతూ పోలింగ్ ముందు రోజు, పోలింగ్ రోజు అనుసరించాల్సిన విధులపై అవగాహన కల్పించారు. మాస్టర్ ట్రైనీలు పెద్దిరాజు, రాంబాబు, సీతాలసత్యనారాయణ, హరికృష్ణలు శిక్షణ ఇచ్చారు. తహసీల్దార్ వెంకట శివయ్య, డీటీ బొడ్డేపల్లి దుర్గ ప్రసాదులు మాట్లాడారు. శిక్షణలో 400 మంది పీఓ, ఏపీఓలు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు

పెదపాడు: పెదపాడులో 263 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు పెదపాడు మండల వ్యవసాయ అధికారి వానపల్లి ప్రదీప్‌కుమార్ తెలిపారు. మండలంలో వట్లూరు, వేంపాడు, అప్పనవీడులో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఇప్పటి వరకు 263 టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఆర్బీకేల ద్వారా కొనుగోలు చేసినట్టు తెలిపారు. 35వేల గోనె సంచులు రైతు భరోసా కేంద్రాల్లో అందుబాటులో ఉంచామన్నారు.

వలంటీర్ల రాజీనామా



ఎంపీడీఓ కార్యాలయం వద్ద రాజీనామా పత్రాలు చూపిస్తున్న వలంటీర్లు

నిడమర్రు: పేదలకు సంక్షేమం కోసం సేవ చేస్తున్న తమపై ప్రతిపక్ష పార్టీ వేధింపులు భరించలేక రాజీనామా చేస్తున్నట్టు అడవికొలను గ్రామ సచివాలయం-1, -2 వలంటీర్లు తెలిపారు. సచివాలయం-1లో 15 మంది, సచివాలయం-2లో 9 మంది వలంటీర్లు మంగళవారం తమ రాజీనామా పత్రాలను ఎంపీడీఓ కార్యాలయంలో అందజేశారు. టీడీపీ, ఈ సందర్భంగా జనసేన పార్టీ శ్రేణులపై వలంటీర్లు మండిపడ్డారు.

విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాల సర్వే పరీక్ష

భీమడోలు: రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం నిర్వహించిన లెర్నింగ్ ఎచీవ్‌మెంట్ సర్వే పరీక్ష ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించారు. విద్యార్థులు అభ్యసనా సామర్థ్యాలను గుర్తించేందుకు నిర్వహించిన ఈ పరీక్షకు మండలంలోని భీమడోలు-1, గుండుగొలను-1, ఎంఎంపురం, పూళ్ల ఉన్నత పాఠశాలలను ఎంపిక చేశారు. పాఠశాలల్లో నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థుల్లో తెలుగు, ఆంగ్లం సబ్జెక్టులకు సంబంధించిన పరీక్ష నిర్వహించారు. గుండుగొలను-1 పాఠశాల హెచ్‌ఎం పాశం పాండురంగారావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పరీక్షను భీమడోలు ఎంఈవో అయినపర్తి భాస్కర్‌కుమార్ పరిశీలించారు. మండల వ్యాప్తంగా 119 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా వారిలో 11 మంది గైర్హాజరు కాగా 108 పరీక్ష రాసారు. గుండుగొలను-1 పాఠశాలలో 33 మందికి 31 మంది పరీక్ష రాసారు. ప్రశ్నాపత్రాలను ఉన్నతాధికారులకు సమర్పిస్తామని ఎంఈవో పేర్కొన్నారు.

జననేతకు అడుగడుగునా నీరాజనం



గణపవరం మండలం రాచూరులో వృద్ధుల సమస్యలు తెలుసుకుంటున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి



నిడమర్రు మండలం బువ్వనపల్లిలో జగనన్నను చూసిన ఆనందంలో మహిళలు, అభిమానులు

మేమంతా సిద్ధం విజయవంతం

గణపవరం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలు అడుగడుగునా నీరాజనాలు పలికారు. నిర్ణీత సమయం 10 గంటల కన్నా దాదాపు 3 గంటల ఆలస్యంగా మధ్యాహ్నం 1 గంటలకు గణపవరం చేరుకున్న సీఎం జగన్‌కు ప్రజలు, వైఎస్సార్ సీపీ శ్రేణులు, అభిమానులు ఘనస్వాగతం పలికారు. గణపవరం మూడురోడ్ల కూడలిలోని పోలీస్ ఐలెండ్ ప్రాంతానికి చేరుకోగానే జై జగనన్న, జై వాసన్న నినాదాలతో హోరెత్తించారు. ప్రజలకు జగన్ చేతులు ఊపుతూ అభివాదం చేశారు. ప్రచార రథంపైకి ఎక్కి ప్రజలు, పార్టీ కార్యకర్తలు, అభిమానులకు చేతులు జోడించి అభివాదం చేశారు. పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే వాసుబాబు భుజం తట్టి గెలిపించాలని కోరారు. గణపవరం నుంచి సరిపల్లె వరకు రోడ్లకు ఇరువైపులా మండుటెండను సైతం లెక్కచేయకుండా ప్రజలు ముఖ్యమంత్రి రాక కోసం ఎదురు చూశారు. ఆయన వాహనంపైకి పూలు విసిరి తమ అభిమానాన్ని చాటుకున్నారు. బాలయ చెరువు వద్ద సీఎం జగన్ ప్రజలను పలకరించారు. వృద్ధుల యోగక్షేమాలను ఆరాతీశారు. సరిపల్లె సెంటర్, సరిపల్లె అంబేడ్కర్ విగ్రహం, మండల పరిషత్ కార్యాలయం వద్ద ప్రజలకు సీఎం జగన్ బస్సులో నుంచి అభివాదం చేశారు. సీఎం వెట ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు ఉన్నారు.

జగన్‌కు ఘనస్వాగతం

బువ్వనపల్లి సెంటర్‌లో సీఎం జగన్‌కు ఎమ్మెల్యే సోదరులు పుప్పాల చినబాబు, కన్నబాబు, కార్తీక్, పార్టీ నేతలు నౌడు రమణ, సంకు సత్య కుమార్, సంకు నాగేశు, సంకు శ్రీను తదితరులు, గణపవరం సెంటర్‌లో ఎంపీపీ అర్ధవరం రాము, జెడ్పీటీసీ దేవారపు సోమలక్ష్మి, పార్టీ మండల కన్వీనర్ దండు రాము, పట్టణ కన్వీనర్ రొంగల శ్రీను, రాష్ట్ర సూర్యబలిజ కార్పొరేషన్ చైర్మన్ శెట్టి అనంతలక్ష్మి, పార్టీ నేతలు కాకర్ల శ్రీను, నడింపల్లి సోమరాజు, మాదేటి సురేష్, రుద్రరాజు సుబ్బరాజు, సరిపల్లె చిన్నా, సాగిరాజు సత్తిబాబు, కూసంపూడి రామకృష్ణ, కొనిశెట్టి రమేష్, తెనాలి సునీల్, నన్నేటి మోహన్, సర్పంచ్ మూర అలంకారం, ఎంపీటీసీ సభ్యులు, పార్టీ ముఖ్యనేతలు స్వాగతం పలికారు.

కార్యకర్తలలో జోష్

సీఎం జగన్ ఎన్నికల ప్రచారం ఉంగుటూరు నియోజకవర్గం పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహాన్ని నింపింది. భీమడోలు మండల గుండుగొలను నుంచి భీమడోలు, పాతూరు, పూళ్ల, ఉంగుటూరు మండలం కైకరం, చేబ్రోలు, నారాయణపురం, రావులపర్రు, రాచూరు, సీతారామపురం, నిడమర్రు మండలం నిడమర్రు, మందలపర్రు, బువ్వనపల్లి మీదుగా గణపవరం మండలం గణపవరం, సరిపల్లె గ్రామా ల మీదుగా ముఖ్యమంత్రి పర్యటన సాగింది.



గణపవరంలో జగనన్న కోసం ఎదురుచూస్తున్న మహిళలు



గణపవరంలో ప్రజలకు అభివాదం చేస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి



రాచూరులో సీఎం జగన్‌కు అభివాదం తెలుపుతున్న మహిళలు



నిడమర్రులో ప్రజలకు అభివాదం చేస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి



సీఎం జగన్‌కు ఉత్సాహంగా స్వాగతం పలుకుతున్న యువత

సంక్షేమ సారథికి జేజేలు

నిడమర్రు / భీమవరం (ప్రకాశం చౌక్): మేమంతా సిద్ధం బస్సు యాత్ర ఉంగుటూరు మండలం మీదుగా నిడమర్రు మండలంలోకి మంగళవారం పందికోడు వంతెన వద్ద ప్రవేశించింది. ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ శ్రేణులు, జగన్ అభిమానులు, ప్రజలు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అడుగడుగునా ఘన స్వాగతం పలికారు. మేమంతా సిద్ధం.. సంక్షేమ సారధికి జయహో అంటూ నినదించారు. ముఖ్యమంత్రిని చూడటానికి మండుటెండను సైతం లెక్క చేయకుండా మహిళలు, వృద్ధులు, యువత, విద్యార్థులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. జై జగన్.. నువ్వే మా నమ్మకం.. మళ్లీ మీరే సీఎం అంటూ నినాదాలతో హోరెత్తించారు. దీంతో సీఎం జగన్ చిరునవ్వుతో నమస్కరిస్తు ముందుకు సాగారు. ఉదయం 9.30 గంటలకు రావాల్సిన జగన్ బస్సు యాత్ర గంటకు పైగా ఆలస్యమైంది. నిడమర్రు కూడలి, మందలపర్రు, బువ్వనపల్లి గ్రామాల్లో సీఎం జగన్ బస్సుదిగి వృద్ధులు, వికలాంగులు, అభిమానులుతో మమేకమయ్యారు. నిడమర్రులో పింఛన్‌ను రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెంచాలని, కొల్లేరు రైతులకు న్యాయం చేయాలంటూ వినతి పత్రాలు అందజేశారు. మందలపర్రులో టీటీడీ బోర్డు సభ్యుడు గాదిరాజు సుబ్బరాజు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అభిమానులు హాజరయ్యారు. వారితో జగన్ కొద్ది సేపు మాట్లాడారు. బువ్వనపల్లిలో ఎమ్మెల్యే వాసుబాబు సీఎం జగన్‌కు పలువురు పింఛన్ లబ్ధిదారులను పరిచయం చేశారు. వారంతా జగన్ తమ పెద్దకొడుకుగా అభివర్ణించారు. బువ్వనపల్లి సత్యనారాయణపురంలో రహదారిపై పువ్వులతో రాసిన జై జగన్.. సిద్ధం వాసన్న నినాదాం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. నిడమర్రులో ప్రారంభమైన యాత్ర మందలపర్రు, బువ్వనపల్లి మీదుగా బొబ్బిలి వంతెన వద్ద గణపవరం మండలంలోకి ప్రవేశించింది. సీఎంకు స్వాగతం పలికినవారిలో పార్టీ మండలాల బాధ్యులు పుప్పాల చినబాబు, కన్నబాబు, కార్తీక్, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ వెజ్జు వెంకటేశ్వరరావు, పార్టీ మండల కన్వీనర్ సంకు సత్యకుమార్, జెడ్పీటీసీ కొడే కాశి, ఎంపీపీ ధనుకొండ ఆదిలక్ష్మి, పార్టీ యూత్ సెక్రటరీ సంకు నాగశేషు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ఉన్నారు.

సీఎం జగన్‌కు వినతులు

ఉంగుటూరు: మండలంలోని నారాయణపురం బస్సుయాత్రలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలు తమ సమస్యపై వినతిపత్రాలను అందజేశారు. చేబ్రోలుకు చెందిన యర్రంశెట్టి సూరమ్మ ఇళ్ల స్థలాలకు ఇచ్చిన ఎకరం పొలానికి సంబంధించి నగదు ఇప్పించాలని, తన భర్త చనిపోయాడని సాయం ఇప్పించాలని పూళ్లకు చెందిన కొండేటి రమావతి విన్నవించారు. పైలట్ స్కాలర్‌షిప్ ఇప్పించాలని తాడేపల్లిగూడెంకు చెందిన దేవిడ్‌రాజు కోరారు. తన పొలంలో నిర్మించిన రోడ్డు నిమిత్తం డబ్బులు ఇప్పించమని అర్జావారిగూడెంకు చెందిన వెంకటకుమారి సీఎంకు వినతిపత్రం అందజేశారు. నడక రావడంలేదని వైద్య సాయం కోరుతూ చేబ్రోలు చెందిన హయానా లోవరాజులు, విద్యా దీవెన ఇప్పించాలని రాచూరుకు చెందిన దర్శి సరోజిని, సీతారామపురం మహిళలు తమ గ్రామంలో మంచినీరు రావడంలేదని, డ్రెయినేజీ శుభ్రం చేయించాలని సీఎంకు వినతిపత్రాలు అందజేశారు. రాచూరుకు చెందిన వేల్పూరి నాగమ్మ, యాదాల సోనియాలు తమ సమస్యలపై జగన్‌కు వినతులు అందించారు.

పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు



ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు

గణపవరం: ఉంగుటూరు నియోజకవర్గంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని దిగ్విజయం చేసిన వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు కృతజ్ఞతలు తెలిపారు. ఉంగుటూరు నియోజకవర్గం నాలుగు మండలాల్లో పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికారని, మండుటెండను సైతం లెక్కచేయకుండా ముఖ్యమంత్రి పర్యటనలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు చెప్పారు. ఇదే స్ఫూర్తితో ఎన్నికల్లో పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారు.

మళ్లీ రాబోయేది జగనన్న ప్రభుత్వమే



ప్రత్తికోళ్లలంకలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి

ఏలూరు రూరల్ : ప్రతిపక్ష పార్టీలు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నినా ప్రజలు మళ్లీ వైఎస్సార్ సీపీకే పట్టం కడతారని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. మంగళవారం కొల్లేరు గ్రామం ప్రత్తికోళ్లలంకలో వైఎస్సార్ సీపీ ఏలూరు రూరల్ మండల కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల మద్దతుతో కౌరవులైన ప్రతిపక్షాలతో పోరాడుతున్నారని చెప్పారు. ఈ పోరాటంలో జగన్ విజయం సాధించి మరోసారి ముఖ్యమంత్రి అవుతారని తెలిపారు. ఆయన అమలు చేస్తోన్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైఎస్సార్ సీపీని మరోసారి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ ఐదేళ్లలో దెందులూరు నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ పథకాల ద్వారా మూడు వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు. ప్రజల్లో జగన్‌కు వస్తోన్న మద్దతు, ప్రజాధరణ చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు దాడులకు పునుకుంటున్నాయని ఆరోపించారు. రాబోయే ఐదేళ్లలో దెందులూరు నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని అబ్బయ్యచౌదరి హామీ ఇచ్చారు. ఈనెల 19 తేదీ తాను నామినేషన్ వేస్తున్నాని, ప్రజలంతా హాజరుకావాలని ఆయన కోరారు. కొల్లేరు గ్రామాల అభివృద్ధికి అబ్బయ్యచౌదరి ఎనలేని కృషి చేశారని ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ కొనియాడారు. దెందులూరు ఎమ్మెల్యేగా మరోసారి అబ్బయ్యచౌదరిని గెలిపించేందుకు కొల్లేరు గ్రామాల ప్రజలు కృషి చేయాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే కొల్లేరు ప్రజలను విభజించి పాలించారని గుర్తుచేశారు. ప్రజల కష్టాలను పట్టించుకోలేదని విమర్శించారు. తొలుత గ్రామస్తులు అబ్బయ్యచౌదరికి ఘన స్వాగతం పలికారు. భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ప్రత్తికోళ్లలంక ప్రజలు వైఎస్సార్‌సీపీకి మద్దతు ప్రకటించారు. పార్టీ మండలాధ్యక్షుడు తేరా ఆనంద్ అధ్యక్షతన వడ్డి కార్పొరేషన్ చైర్మన్ ముంగర సంజీవ్‌కుమార్ పరివేక్షణలో నిర్వహించిన ఈ సమావేశంలో టీటీడీ బోర్డు మెంబర్ నెరుసు నాగసత్యం, ఎంపీపీ పెన్మెత్స శ్రీనివాసరాజు, నాయకులు మండల కొండలరావు, జయమంగళ రామారావు, పల్లెం ప్రసాద్, నరహరిశెట్టి రాధాకృష్ణ, బొల్లిముంత రాము, గుడిపూడి రఘు, ఘంటసాల మహలక్ష్మీరాజు, బలే సత్యప్రసాద్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ శ్రేణుల్లో నూతనోత్సాహం



గుండుగొలను వద్ద ప్రజలకు అభివాదం చేస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి

భీమడోలు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మేమంతా సిద్ధం బస్సు యాత్ర వైఎస్సార్ సీపీ శ్రేణుల్లో నూతనోత్సాహాన్ని నింపింది. ఉంగుటూరు నియోజకవర్గంలో బస్సు యాత్రకు విశేష స్పందన లభించింది. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు జననేత జగన్‌కు ఘన స్వాగతం పలించారు. నారాయణపురంలో బస చేసిన సీఎం జగన్‌ను చూసి భీమడోలు మండలం నుంచి ఎండను సైతం లెక్క చేయకుండా మంగళవారం భారీగా తరలివెళ్లారు. సోమవారం రాత్రి సీఎం కాన్వాయ్ గుండుగొలను, భీమడోలు, కురెళ్లగూడెం, పూళ్ల గ్రామాల మీదుగా ముందుకు సాగింది. సంక్షేమ సారధి జగన్‌ను చూసి ప్రజలు పులకించుపోయారు. బస్సు యాత్ర వెంట పార్టీ శ్రేణులు నారాయణపురం వరకు తరలివెళ్లారు. నియోజకవర్గ పరిధిలోని ముఖద్వారమైన గుండుగొలనుకు సీఎం జగన్ కాన్వాయ్ రాగానే అశేష జనవాహిని ఎదురెళ్లి జై జగన్, జైజై జగన్, సీఎం సీఎం అంటూ చేసిన నినాదాలతో ఆ ప్రాంతమంతా హోరెత్తింది. గుండుగొలను తదితర పరిసర గ్రామాలతో పాటు కొల్లేరు వాసులు వేలాదిగా తరలివచ్చారు. సీఎం జగన్‌కు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు గ్రామాల వారీగా వివరాలను తెలియజేశారు. అనంతరం భీమడోలు, కురెళ్లగూడెం, పూళ్ల గ్రామాల మీదుగా ఉంగుటూరు మండలం కైకరం చేరింది. కార్యక్రమాల్లో టీటీడీ పాలకవర్గ సభ్యుడు గాదిరాజు సుబ్బరాజు, రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షుడు నౌడు వెంకట రమణ, రాష్ట్ర జాయింట్ కార్యదర్శి వగ్వాల అచ్యుతరామారావు, ఎంపీపీ కనమాల రామయ్య, జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ రంగ, ఏఎంసీ చైర్మన్ ఇంజేటి నీలిమజూనియర్, డీసీసీబీ డైరెక్టర్ కందులపాటి రాజీలు, మండల బాధ్యులు పుప్పాల కార్తీక్, మండల కన్వీనర్ రావిపాటి సత్య శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి ముళ్లగిరి జాన్సన్, ఉపసర్పంచ్ ముదుండి సూర్యనారాయణరాజు, ఆర్బీకేల చైర్మన్ పసుపులేటి సత్యనారాయణ, మండల యూత్ కన్వీనర్ మద్దుల రాజా, సర్పంచ్‌లు పాము సునీతామాన్‌సింగ్, వెజ్జు బాలాజీ, దాయం సుజాత ప్రసాద్, గుడివాడ నాగగౌతమి సీతారామాంజనేయులు, ఏపూరి భానుదీపిక రాంబాబు, మానుకొండ నాగేశ్వరరావు, ఎంపీటీసీలు గంటా శ్రీనివాసరావు, అంబటి దేవీ ప్రసాద్, పాల్నాటి శ్రీను, నాయకులు రామిశెట్టి శ్రీను, మద్దాల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

పిప్పర నుంచి తేతలి వరకు జనం బారులు



ఉంగుటూరు నియోజకవర్గం పిప్పరలో అపూర్వస్వాగతం పలికిన వైఎస్సార్ సీపీ శ్రేణులు

తాడేపల్లిగూడెం: వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన మేమంతా సిద్ధం బస్సుయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు.మంగళవారం రాత్రి భీమవరం బహిరంగ సభ ముగిసిన తర్వాత బయలుదేరిన సీఎం జగన్ కోసం గంటల ముందే రోడ్లపైకి చేరి జనం నేత జగన్‌మోహన్‌రెడ్డి కోసం వేచి చూశారు. రాత్రి ఎనిమిది గంటల సమయానికి ఉంగుటూరు నియోజకవర్గం పిప్పర గ్రామానికి బస్సుయాత్ర చేరుకుంది. అశేష సంఖ్యలో చేరిన అభిమానులు, కార్యకర్తలను చూసి బస్సుపైకి ఎక్కి ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు, మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజుతో కలిసి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అభివాదం చేశారు. సీఎం జగన్‌ను చూసేందుకు వయోభారాన్ని కూడా లెక్కచేయకుండా రోడ్డుపైకి వచ్చిన మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ క్రమశిక్షణా సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు ఇందుకూరి రామకృష్ణంరాజును చూసి బస్సుపై నుంచి ఎలా ఉన్నారు. కలుద్దామనే భావన వచ్చేలా సైగలతో పలుకరించారు. అక్కడి నుంచి ఉంగుటూరు నియోజకవర్గం సీహెచ్ అగ్రహారం చేరుకున్నారు. అక్కడ భర్త అనారోగ్యం కారణంగా ఆర్థిక సాయం సాయం కోరుతూ వేచి ఉన్న పచ్చిపాల పద్మశ్రీని పలుకరించి తమ ప్రభుత్వం వచ్చాక తప్పకుండా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గం ముదునూరు శివారు అరుంధతీయపేట మీదుగా ఉంగుటూరు నియోజకవర్గం గణపవరం మండలం చిలకంపాడు లాకుల మీదుగా కాశిపాడు చేరుకున్నారు. ఎమ్మెల్యే అభ్యర్థులు పుప్పాల వాసుబాబు, కొట్టు సత్యనారాయణ, గణపవరం మండల ఎంపీపీ అర్ధవరం రాము, జెడ్పీటీసీ సభ్యులు డి.సోమలక్ష్మి, మండల కన్వీనర్ దండు రాము, పిప్పర సర్పంచ్ కాకర బేబీ, వైస్ ఎంపీపీ నీతిపూడి వీరమ్మ, పార్టీ నాయకులు కాకర శ్యామ్ పాల్గొన్నారు. పిప్పర నుంచి రావిపాడు వరకు సుమారు గంటన్నరపాటు సాగిన బస్సుయాత్ర, పార్టీశ్రేణుల్లో జోష్ నింపింది.

సంక్షేమం, అభివృద్ధిపై విస్తృత ప్రచారం



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి

పెదవేగి: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంచేసిన సంక్షేమం, అభివృద్ధిపై రాబోయే 20 రోజుల్లో గ్రామాల్లో విస్తృత ప్రచారం చేయాలని ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి పార్టీ శ్రేణులకు సూచించారు. మంగళవారం పెదవేగి మండలం రాట్నాలకుంటలో నిర్వహించిన వైఎస్సార్‌సీపీ మండల విస్తృతస్థాయి సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొఠారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ గెలుపు ఖాయమని అన్నారు. దెందులూరులో ఘన విజయం సాధించి సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి కానుకగా అందించాలని ఎమ్మెల్యే అన్నారు. నియోజకవర్గంలో పెదవేగి మండలానికి అత్యధిక ప్రాధాన్యం ఉందని, సుమారు రూ.630 కోట్లతో అభివృద్ధి పనులు, అర్హులైన ప్రతి ఒక్కరికీ రూ.450 కోట్ల నిధులతో సంక్షేమ పథకాలను అందించామన్నారు. ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు పూర్తి చేశామన్నారు. మేమంతా సిద్ధం యాత్ర సందర్భంగా దెందులూరు నియోజకవర్గంలో జగనన్నకు అపూర్వ స్వాగతం పలికిన ప్రజలకు, వైఎస్సార్ సీపీ శ్రేణులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆయిల్‌ఫెడ్ మాజీ చైర్మన్ కొఠారు రామచంద్రరావు, నియోజకవర్గ పరిశీలకులు, టీటీడీ బోర్డు మెంబర్ నెరుసు నాగసత్యం, జిల్లా వైఎస్సార్ సీపీ బీసీ సెల్ అధ్యక్షుడు ఘంటా ప్రసాద్, సీనియర్ నాయకులు చలమోలు అశోక్ గౌడ్, జెడ్పీ వైస్ చైర్మన్ పెనుమాల విజయ్ బాబు, పెదవేగి మండల పార్టీ అధ్యక్షుడు జానంపేట బాబు, ఎంపీపీ తాత రమ్యశ్రీ, విజయరాయి సొసైటీ అధ్యక్షుడు పాలడుగు సత్యనారాయణ, కొప్పాక సొసైటీ అధ్యక్షుడు చల్లగొళ్ల భూస్వామి, మేకా లక్ష్మణ్‌రావు, గుత్తా ప్రసాద్, మెట్లపల్లి సూరిబాబు, భాను, ఊదరగొండ చంద్రమౌళి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు ఇతర ప్రజాప్రతినిధులు, బూత్ కన్వీనర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు వైఎస్సార్ సీపీ శ్రేణుల సమావేశం

దెందులూరు: పోతునూరులో బుధవారం సాయంత్రం 6 గంటలకు దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అధ్యక్షతన దెందులూరు మండల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించనున్నట్టు పార్టీ దెందులూరు మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని, జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం గంగరాజు, ఎంపీపీ బొమ్మనబోయిన సుమలత అన్నారు. సమావేశానికి మండలంలో వైఎస్సార్ సీపీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని కోరారు.